# అవిద్య - పూర్వపక్షము

* అవిద్య స్వరూపాన్ని కప్పివేస్తుంది.
* అనేక అధ్యాసలు కలుగజేస్తుంది.
* సత్ కాదు, అసత్ కాదు.
* అజ్ఞానమునే అవిద్య అనవచ్చును.
* వస్తువు యదార్థ జ్ఞానము తెలియగానే ఇది పోతుంది.
* జ్ఞానము వుండే లేకపోవడం అని అవిద్యను అనుకోరాదు.
* అవిద్య positive item.
* అవిద్యను ప్రత్యక్ష, అనుమాన, శబ్ద ప్రమాణాల ద్వారా తెలుసుకొనవచ్చును.
* అవిద్య చేత కప్పబడిన బ్రహ్మమే Raw material గా ఉపాదాన కారణంగా అధ్యాసం వస్తుంది.
* బ్రహ్మ నిర్వికారం, స్వయం ప్రకాశకం, చిన్మాత్రం, అయినా అవిద్య చేత ఆచ్ఛాదించబడి ఆ స్వయం ప్రకాశకం లోనే నేను, ఇది తెలివి, ఇది తెలియబడేది. (జ్ఞాత, జ్ఞానము, జ్ఞేయము)
* అలాంటి అవిద్య వలన కలిగిన వివిధ అవస్థల వలన, ముత్యపు చిప్ప, వెండి, పాము, తాడు వంటి అధ్యాసలు, భ్రాంతి జ్ఞానాలు కలుగుతున్నాయి.
* మిథ్య అయిన సమస్త ప్రపంచానికి అవిద్యే కారణం.

# అవిద్య - పూర్వ పక్షము

* అవిద్య స్వరూపాన్ని కప్పివేస్తుంది.
  అనేక అధ్యాసలు కలుగ జేస్తుంది.
  సత్ కాదు, అసత్ కాదు.
  అవిద్య

## అవిద్య - మరిన్ని వివరాలు:-

అవిద్య వలన నిర్విశేష బ్రహ్మ విభిన్న రకాలుగా తోస్తుంది.

1. శుద్ధ చైతన్యం → అవిద్య లేనప్పుడు చైతన్యం
2. మాయావచ్ఛిన్న చైతన్యం → మాయ ఆవరించిన చైతన్యం (మంచి గుణాలతో)
3. అంతఃకరణావచ్ఛిన్న చైతన్యం → మలిన సత్త్వ ప్రధాన అవిద్య ఆవరించి చైతన్యం (జీవుడు)
4. వృత్త్య వచ్ఛిన్న చైతన్యం →
5. విషయా వచ్ఛిన్న చైతన్యం → నిర్జీవులు తమః ప్రధాన అవిద్య ఆవరించడం వలన వచ్చిన చైతన్యం.

## అవిద్య :-

1. శుద్ధ సత్త్వ ప్రధాన అవిద్య → మాయ
2. మలిన సత్త్వ ప్రధాన అవిద్య → అవిద్యలో తారతమ్యాల వలన అనేకమంది / రకాల జీవుళ్ళు భాసిస్తారు.
3. తమః ప్రధాన అవిద్య →

I. బ్రహ్మ ని ఆవరించినది అవిద్య (ముత్యపు చిప్పని ఆవరించిన వెండిలాగ). బ్రహ్మకి అవిద్య వలయంగా అంతా కనబడుతోంది. (ముత్యపు చిప్పకి తనమీద వెండి కనబడుతున్నట్లు). కాని బ్రహ్మ జ్ఞాత కాదు (ముత్యపు చిప్ప కూడా జ్ఞాత కాదు). అందుచే బ్రహ్మ ఎవరిని చూస్తుంది/తెలుసుకుంటుంది.

II. బ్రహ్మ మీద అవిద్య ఉన్నట్లు ఎలా తెలిసింది. దానికి అవిద్య అని ఎవరు పేరుపెట్టేరు.

III. అలాకాదు అవిద్య లాంటిది ఆవరించింది. అంటే అది సత్యమా, అసత్యమా (ఆ అవిద్యజాతి). ఒకవేళ సత్యమే అయితే సత్యం అయిన జాతి అసత్యం అయిన వస్తువులను ఆశ్రయించి ఉంటుందా. ఒక వేళ ఆ జాతి అసత్యమే అయితే అసత్యమైన జాతిలో సత్యం అయిన అవిద్యకి సంబంధం ఎలా. అంతే కాక అసత్యం అయిన జాతి సత్యం అయిన శబ్దజ్ఞానాలను ఎలా తెలుపుతుంది. నిజజీవితంలో ఈ భ్రాంతులు కలగడానికి కారణం వేరు.

* అన్ని పదార్థాలు, పాంచభౌతికములు, పంచీకరణోద్భూతాలు కాబట్టి, పోలికలు ఉంటాయి.
* అంతేకాక, ఒక కాగడా వేగంగా తిప్పితే చక్రంలా కనబడటానికి కారణం నేత్రం ఆ భ్రమణ గతిలో నున్న కాగడాను గ్రహించ లేకపోవడం.
* ఎడారిలో ఎండమావికి కారణం, అది సూర్యకిరణాలు, పదార్థ ఛాయల వల్ల ఏర్పడినవి. వాటిల్లో జలాంశం ఉండటం వల్ల జలం లాగా కనబడుతుంది.

* అద్దంలో ముఖం కూడా అసత్యం కాదు. అద్దం పట్టి పరావర్తనమునకు తోడ్పడుతుంది. కంటిలో ముఖ ప్రతిబింబము తద్వారా ఏర్పడి, ముఖం అద్దంలో ఉన్నట్లు తోస్తోంది.
* అలాగే దిగ్భ్రమ కూడా! దిక్కులు అన్నీ సాపేక్షమే. నాగపూర్ హైదరాబాదుకు ఉత్తరాన ఉంది. ఢిల్లీకి దక్షిణాన ఉంటుంది.
* చంద్రుడు రెండుగా కనపడడానికి కారణం నేత్ర దోషమో, కంటిని ఒత్తడం వల్ల కాని జరుగుతుంది.
* అందువలన ఏ జ్ఞానం అయినా యథార్థమే. పరిష్కారం కాకపోవచ్చు.

| పూర్వపక్షం | సిద్ధాంతం |
| --- | --- |
| 1. అవిద్య positive item. అలాగ అయితే అవిద్యకీ, జ్ఞానానికీ ఘర్షణ ఉండదు. | 1. జ్ఞానం లేకపోవడం ప్రత్యక్షంలో గోచరించదు. |
| 2. నేను అజ్ఞానిని అని వాడుతున్నాము కదా. అంటే అజ్ఞానము/అవిద్య పరోక్షముగా తెలుస్తోంది. | 2. అనుమానం వలననూ తెలియదు |
| 3. నేను అనే సాక్షి చైతన్యం వస్తువులని గోచరింపజేస్తూ జ్ఞానాన్ని కలుగజేస్తుంది. మనకి కలిగే జ్ఞానానికి సాక్షిగా ఉంటుంది. అది లేకుండా జ్ఞానము కలుగదు. దానికి గోచరించే వస్తువులు అసత్యాలు. అంటే ఈ సాక్షి | 3. అవిద్యని ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నాము అంటే అలాగే ఆత్మని కూడా ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నట్లు కదా! అలా గోచరమయితే అజ్ఞానం / అనుభూతి అపరమార్థం. ఆ ప్రత్యక్షం అవిద్యని ఆత్మ తెలుసుకొనే |

చైతన్యానికి వస్తువుల యదార్థ స్థితి తెలియక అవిద్య మాత్రమే తెలుస్తోంది. ఆ జ్ఞానం అవిద్యను తెలుసుకున్నా దానిని నశింపచేయ లేదు.

4. అన్ని వస్తువులు జ్ఞానగోచరాలే. వీటిలో రూపాదులున్నవి. ఒక ప్రమాణం ద్వారా తెలుసుకోబడతాయి. రూపాదులు లేనివి (ఆత్మ వంటివి), స్వయం ప్రకాశకాలు. వాటిని తెలుసుకొనుటకు ఏ ప్రమాణం అక్కరలేదు. అందుచే అవిద్య కన్నా వేరుగా ఆత్మ ఉండగలదు. నేను అజ్ఞానిని అన్నప్పుడు. అవిద్యని ప్రత్యక్షంగా గ్రహించడం సాధ్యమే.

5. ఉంటుంది.

6. ఆత్మ గురించిన జ్ఞానం వేరు. అందుకే నేను అజ్ఞానిని అంటున్నాము.

ఒక వస్తువుగా ఎలా విడదీయం గలదు.

4. అలా అయితే ఆత్మ గురించిన జ్ఞానం ఆ(ప్రత్యక్షంలో) ఉంటుందా?

5. అలా అయితే జ్ఞానం, అజ్ఞానం కలసి ఆత్మలో ఉండలేవు. ఆ రెండూ వ్యతిరేకం కనుక.

6. ఆత్మని గురించిన జ్ఞానం లేదంటే, అవిద్య ఎక్కడుందో దేనికి సంబంధించి ఉందో చెప్పలేము. అవిద్యని గుర్తించేది ఎవరు?. అందుచే అజ్ఞానాన్ని గ్రహించనే గ్రహించలేము అందుచే అవిద్యను ప్రత్యక్షంలో గ్రహించ లేము.

7. అజ్ఞానానికి విరుద్ధం అయినది.
ఆత్మ గురించిన external యదార్థ జ్ఞానమే కాని అవిద్యకి ఆశ్రయం గా ఉన్న Internal ఆత్మ జ్ఞానం కాదు. అవిద్య చేత కలుషితం అవటం వలన యదార్థ ఆత్మజ్ఞానం లో వచ్చిన మారిన దృష్టి ఈ అవిద్యకు ఆశ్రయంగా ఉన్నది. అందుచే అవిద్యకు ఈ మారిన ఆత్మ జ్ఞానానికి ఘర్షణ లేదు. రెండూ వ్యతిరేకం కావు.

8. అవిద్య చీకటి లాంటిది. positive item. అలాగే అవిద్య కూడా positive item.

7. అయినా అవిద్య positive item గా ఋజువు అవదు. ఎందుకంటే అవిద్యని జ్ఞానం అభావంగా తీసుకుంటే యదార్థ ఆత్మకి సంబంధించినదే అవుతుంది. అందుచేత జ్ఞానం ఉండే ఆశ్రయం, జ్ఞానం లేకపోవటం అనేవి రెండూ ఈ మారిన ఆత్మజ్ఞానానికి గాని యదార్థ ఆత్మవి కావు. అవిద్యను positive Knowledge గా తీసుకున్నా, Negative Knowledge గా తీసుకున్నా, అది జ్ఞానం లేకపోవటమే అవుతుంది. వాక్య ప్రయోగం అందుచే అవిద్యను తెలుసుకోవాలంటే తద్విరుద్ధమైన జ్ఞానం అవసరము తప్పదు. అంటే జ్ఞానం లేకపోవటాన్ని అయినా ప్రత్యక్షంలో గ్రహించాలంటే దానికి విరుద్ధం అయిన జ్ఞానం ఉండాలి.

8. చీకటిని తెలుసుకునే అవకాశం ఉన్నా వెలుగుకి విరోధిగా అంటే వెలుగుని తెలుసుకొని తీరాలి. ఇక్కడ అవిద్యను విధిగా తెలుసుకొనే ప్రయోజనం లేదు. అది జ్ఞానం చేత తొలగించబడుతుంది అని తెలుసుకుంటేనే ప్రయోజనం. జ్ఞానం చేత తొలగించబడుతుందంటే అర్థం జ్ఞానానికి విరోధి అనే జ్ఞానం లేకపోవటం

అన్నది ఒప్పుకుంటే దానితో అవిద్యని తొలగించే జ్ఞానం అంతకు ముందు లేదన్నట్లయిపోయింది.

(9) అవిద్యని తొలగించే జ్ఞానం లేదు. అంటే 'జ్ఞానం లేక పోవడం' ఉండి తీరాలి.

(9) ఎప్పుడూ జ్ఞానమే ఉంది అంటే, జ్ఞానం లేకపోవడం లేదు అంటే జ్ఞానం నిత్యం అని అవిద్యలేనే లేదని, అందుచే జ్ఞానం లేకపోవడమే అవిద్య అని ఒప్పుకోవాలి. నేను అజ్ఞానిని అన్నప్పుడు అవిద్య లాంటి positive item కూడా ప్రత్యక్షంగా గ్రహించబడలేదు అని కూడా ఒప్పుకోవాలి.

(10) బ్రహ్మ, అవిద్య అనుభవించడం లేదంటారా!

(10) బ్రహ్మ స్వయం ప్రకాశం కాబట్టి అవిద్యని అనుభవిస్తున్నాడని ఎలా అంటారు. స్వయంప్రకాశం అంటే తన గురించి తనకి జ్ఞానం ఉంది. అవిద్య అంటే అజ్ఞానం. అజ్ఞానాన్ని అనుభవించడం, జ్ఞానాన్ని అనుభవించడం రెండూ ఎలా కుదురుతాయి.

(11) బ్రహ్మ స్వరూపాన్ని అవిద్య కప్పి ఉండడం వలన తన గురించి తనకే జ్ఞానం ఉన్నా అవిద్యని అనుభవిస్తున్నాడు అని.

(11) అలాగయితే బ్రహ్మ నశించిపోవడమే మిగులుతుంది. ఎందుకంటే తనంత తాను ప్రకాశించడమే స్వభావంగాగల బ్రహ్మని వేరొకటి కప్పితే ఎలా! బ్రహ్మ ఉండదు. అవిద్య చేత కప్పబడితేగాని బ్రహ్మ దానిని అనుభవించడం కుదరదు. బ్రహ్మ అనుభవిస్తే కాని అవిద్య కప్పలేదు.

(12) అవిద్యని బ్రహ్మ ప్రత్యక్షంలో గ్రహించిన తరువాతే కప్పుతుంది.

(13) నేరుగానే

(14) అవిద్య నాశనం అయి తీరాలి కదా...

మీరు/ అవిద్యని బ్రహ్మ ప్రత్యక్షంలో గ్రహిస్తుందంటున్నారు కదా. గ్రహించిన తరువాత బ్రహ్మని అవిద్య కప్పుతుందా. కప్పిన తరువాత బ్రహ్మ గ్రహిస్తుందా.

(12) అవిద్య బ్రహ్మని కప్పడం వలననే ప్రపంచం (మిథ్య) కనిపిస్తోంది అని అన్నారు కదా. బ్రహ్మ తనని కప్పక ముందే అవిద్యని ప్రత్యక్షంగా గ్రహిస్తూ ఉంటే అవిద్య వలన కలిగే ప్రపంచాన్ని కూడ గ్రహించగలగాలి. అప్పుడింక అవిద్య కప్పడం అనవసరం. అంతే కాదు. అలాంటి అవిద్య అవసరమే పోయింది కదా. ఉన్నా లేకున్నా బ్రహ్మ అసత్యాన్ని గ్రహించేస్తున్నట్లు.

(13) బ్రహ్మ అవిద్యని నేరుగా అనుభవిస్తోందా ఇంకోదాని ద్వారానా. నేరుగా అయితే అది బ్రహ్మ స్వభావం, స్వరూపం అవుతుంది కనుక అజ్ఞానం ఎప్పటికీ పోదు. బ్రహ్మకి ఎప్పటికీ విముక్తి ఉండదు.

(14) బ్రహ్మ స్వరూపమే కనుక బ్రహ్మ కూడా నాశనం అయి తీరాలి. అప్పుడు బ్రహ్మ స్వరూపమే అలా అనుకుంటే. అంటే నేరుగా అవిద్యని అనుభవించదు అనుకుంటే ఇంకో చిక్కు.

ముత్యప్పు చిప్ప మీద వెండి భ్రాంతిగా చూసేవాడికి ఆ వెండి భ్రాంతి ఎలా పోతుంది. ముత్యప్పు చిప్ప యదార్థ జ్ఞానము తెలుసుకుంటే. మరి ఇక్కడో! ముత్యప్పు చిప్ప యదార్థ జ్ఞానంతోనే వెండి అనే భ్రాంతి జ్ఞానం కలిసి ఉన్నదనుకోండి. అప్పుడు ముత్యప్పు చిప్పే నశించినట్లు గాని, భ్రాంతి జ్ఞానం నశించినట్లు కాదు. అట్లే బ్రహ్మ అవిద్యను అనుభవిస్తూ ఉంటే బ్రహ్మ నశించాలి.

(15) నేరుగా కాదు, ఇంకొక దాని ద్వారా అనుభవిస్తుందంటే

(15) అనవస్థా దోషము. ఆ మరొకటి ఇంకొక అవిద్య. దానికి ఇంకొకటి.

(16) అవిద్యని బ్రహ్మ గ్రహించిన తరువాత అది దానిని కప్పుతుంది. అనుకుంటా, బ్రహ్మని అవిద్య కప్పిన తరువాతనే అనుభవిస్తుంది అంటే.

(16) అవిద్య బ్రహ్మని కప్పడమే ముందు జరిగితే అది మరి జ్ఞానం వలన పోదు. నేత్ర దోషం వలన ఇద్దరు చంద్రులు కనబడతారు. అలా తెలిసి యదార్థ జ్ఞానం కలిగినా వారికి ఇద్దరు చంద్రులు పోరు. ఆ నేత్ర దోషం పోయేంత వరకు అలాగే బ్రహ్మకు ఈ ప్రపంచం అంతా భ్రమ అనే విషయాన్ని యదార్థ జ్ఞానం వలన పోదు. ఇంకేదో కావాలి. దాన్ని పోగొట్టడానికి. అది వేద సిద్ధాంత విరుద్ధం.

(17) అవిద్య అనేది బ్రహ్మని కప్పడం. అనుభవింప జేయడం. ఒకేసారి చేస్తుందని అందాం.

(18) అవిద్యకు ముందర బ్రహ్మని ఇంకేదో కప్పింది. కనుక అవిద్యని అనుభవించడం ప్రారంభించింది. ఇక అప్పుడు అవిద్య వచ్చేసింది అంటే.

(19) అసలు అవిద్య బ్రహ్మని కప్పనే కప్పలేదు. Just అనుభవిస్తున్నాడని అంటే.

(20) బ్రహ్మని అవిద్య కప్పినప్పుడు బ్రహ్మ సంపూర్ణంగా ప్రకాశించడం లేదు అంటే బ్రహ్మ నశిస్తున్నట్లు అయిపోతుంది కనుక కొంత ప్రకాశిస్తోంది అంటే.

(17) కుదరదు. తనంతతాను వెలుగుతున్న బ్రహ్మ ఆ వెలుగుని అనేది కప్పబడకుంటే అవిద్యకి సాక్షిగా ఉండలేదు. అనుభవించనూ అనుభవించలేదు. ఆ స్వరూపం ప్రకాశించడం మానితేనే కాని దేనిని చూడలేదు.

(18) అవిద్య అనేది లేదన్నమాట. బ్రహ్మని కప్పిన తరువాతనే అనుభవించబడుతోంది. అంటే అప్పటి నుంచే అది ఉన్నట్లు లెక్క అయినా అది అనవస్థకు దారి తీస్తుంది. ఆ కప్పిన ఇంకేదో ఏమిటి అన్న ప్రశ్న వచ్చి.

(19) కుదరదు. బ్రహ్మ స్వయం ప్రకాశకం.

(20) బ్రహ్మ నిరయవి. నిర్గుణి. అందుచే homogeneous entity అందువలన కొంత ప్రకాశించి, కొంత ప్రకాశించక పోవడం కుదరదు.

(22) ఆ అప్రకాశం - ప్రకాశించకపోవడం అనేది పోతుంది గా. యదార్థ జ్ఞానం కలగగానే. అందుచే బ్రహ్మ అంతా అప్పుడు ప్రకాశిస్తుంది. అలా పోకపోతే బ్రహ్మకి విముదలే ఉండదు. కనుక యదార్థజ్ఞానం చేత ఈ అప్రకాశం పోతుంది.

(23) స్పష్టంగా ప్రకాశించడం.

(24) ఉంది

(25) అస్పష్టంగా ఉండడమే స్వరూపం అయితే

(22) బ్రహ్మ Original స్వరూపం ఏమిటి?

(23) ఈ స్పష్టంగా ఉండడం అనేది 'అప్రకాశం' నశించడానికి ముందే ఉందా, లేదా.

(24) అప్రకాశం ఉన్నప్పుడు కూడా స్పష్టంగా ఉందా. అయితే అప్రకాశం అనేది ఎలా వస్తుంది అసలు? అవిద్య ఆ ప్రకాశాన్ని ఎలా తగ్గి బ్రహ్మ స్పష్టంగా ఉంటే అవిద్య అవసరం ఏమిటి?

(25) అస్పష్టతగా ఉండడమే బ్రహ్మ స్వరూపం అయి, అవిద్య తొలగగానే ఆ అస్పష్టత పోయి స్పష్టత వస్తుందా. అంటే ఇది వరకు లేని స్వరూపాన్ని ఇప్పుడు సృష్టించే మన్నమాట. అదే మోక్షం అంటే? అంటే మోక్షం సృష్టించబడినదే అంటే నాశనం అవచ్చు. అంటే అనిత్యం అసత్యం.

(26) అవిద్య అనే దోషం కూడా అసత్యం. నిజంగా లేని ప్రపం-చం అంతా దానివలననే బ్రహ్మ మీద కనిపిస్తోంది. అసత్యం అయిన దాని నుంచే అసత్యం కనిపిస్తుంది.

(26) దోషం అసత్యం. కనిపించే వస్తువు అసత్యం. అసత్యమైన దోషం వలన అసత్యమైన వస్తువులు కనపడుతున్నాయి. ఇలా కనపడడానికి సత్యమైన బ్రహ్మ అవసరం ఏమున్నది. ఇది అసత్యం కనుక అసత్యంగా కనిపిస్తోంది. మరి బ్రహ్మ సత్యం అను మాట ఎక్కడ నుండి వచ్చినది. బ్రహ్మని సత్యం అన్నా అసత్యం అన్నా పెద్ద తేడా లేదు. దోషం పోగానే ప్రపంచం గోచరించదు. సర్వం శూన్యం. అందు బ్రహ్మ సత్యం అని అననక్కరలేదు

## అనుమాన ప్రమాణము — ప్రమాణానుపపత్తి:-

### పూ. ప

చీకటి positive item. చీకటికి రంగు, గోచరత్వము ఉన్నాయి. చీకటి అంటే వెలుగు లేకపోవడం కాదు. ఇది ముందు నుంచే ఉన్నది. ఇది ఆత్మని ఆవరించి ఉన్నది. ఇది ఆత్మని ఆవరించి ఉన్నది. ఆత్మ జ్ఞానం (వాక్యార్థాల వలన etc.) కలిగిన తరువాత ఈ అవిద్య పోతుంది.

### సిద్ధాంతం

అంటే ప్రకాశించని దానిని ప్రకాశింప చేయుడమే (అంటే ప్రపంచం కనపడడం etc.). అవిద్య ఆత్మని ఆశ్రయించడం వలన. అలాగే ప్రకాశించని దానిని ప్రకాశింపచేసేది ఇంకొకటి కూడా ఉండవచ్చును. అలాగయితే అనుమాన ప్రమాణం కుదరదు.

అవిద్య లాంటివి ఎన్నయినా ఉండవచ్చును.
(బ్రహ్మ) స్వరూపానికి చెందిన అవిద్య
ఒకటి, ప్రపంచ స్వరూపానికి
సంబంధించిన అవిద్య ఒకటి ఇలాగ.
అంతేకాక దీపపు కాంతి విరోధి అయిన
చీకటిని పోగొట్టింది అంటే చీకటిని
పోగొట్టింది అంటే ఆ వస్తువు
ప్రకాశిస్తుంది. నేత్రాలకు help
చేస్తుంది. అంటే విరోధిని
పోగొట్టినంత మాత్రాన పదార్థాలు
ప్రకాశింపబడవు. ఇది ఇలాంటిది
అని తెలియజేసేది ఏదో అదే
పదార్థాలని ప్రకాశింపజేస్తుంది.
అది ఇంద్రియ ప్రసారిత జ్ఞానము
కాదు help చేస్తుంది కనుక
దీపపు కాంతి వస్తువులను
ప్రకాశింపజేస్తుంది అంటూ అప్పుడు
ఎక్కువ help వచ్చింది. ఇంద్రి
యాల నుండే కనుక అదే.

ప్రకాశింపని వాటిని ప్రకాశింపజేస్తుంది అనాలి. అందుచేత అనుమాన ప్రమాణము కుదరదు.

**అనుమాన ప్రమాణము కుదరకపోవడానికి కారణాలు:-**

1. అవిద్య (బ్రహ్మలో) ఉండదు. అది అజ్ఞాత కనుక. ఎందుకంటే ముత్యపు చిప్ప గురించిన అజ్ఞానం ముత్యపు చిప్పలో ఉండదు. మన బుర్రలో ఉంటుంది.

2. అవిద్య బ్రహ్మని కప్పదు. అది అజ్ఞాత కనుక. ఎలాగంటే ముత్యపు చిప్ప గురించిన అజ్ఞానం దాన్ని కప్పలేదు.

3. అవిద్య జ్ఞానం చేత తొలగదు. ఎందుకంటే అవిజ్ఞానాన్ని కప్పదు కనుక. ముత్యపు చిప్ప అజ్ఞానం లాగే.

4. బ్రహ్మ అజ్ఞానానికి ఆధారం కాదు. జ్ఞాత కాదు కనుక.

5. బ్రహ్మ అవిద్య చేత మాయబడేది కాదు. ఎందుకంటే అది జ్ఞానానికి విషయము కాదు కనుక బ్రహ్మ నిర్విశేషమైనది కదా! అది వేరొక జ్ఞానంలో తెలియదు. ఏది అవిద్య చేత మాయబడుతుందో అది జ్ఞానంలో తెలుస్తుంది. బ్రహ్మ ఇంకొక జ్ఞానంలో గోచరించదు కనుక అవిద్యచే మాయబడే అవకాశం లేదు.

6. బ్రహ్మకున్న అవిద్య జ్ఞానం చేత తొలగిపోదు. ఎందుకంటే ఆ బ్రహ్మ జ్ఞానానికి విషయం కనుక. (ముత్యపు చిప్ప ఇంకొక జ్ఞానంలో గోచరిస్తుంది అందుచేత అక్కడ అవిద్య జ్ఞానం చేత తొలగుతుంది. బ్రహ్మ ఇంకొక జ్ఞానంలో గోచరించదు కనుక దాని అవిద్య జ్ఞానం చేత పోదు.

7. అవిద్యకు ముందు ఆ అవిద్య లేకపోవడమే తప్ప వేరే అవిద్యా ఏమీ లేదు. ఎందుకంటే అది ప్రమాణం వలన తెలిసింది కనుక. ఎలా అంటే అవిద్య అనుమాన ప్రమాణంలో తెలుస్తుందని సాధించినట్లై. దాన్ని సాధించడానికి ముందు అవిద్య లేనట్లే గా.

8. జ్ఞానం వలన వస్తువులు నశించవు. ప్రపంచంలో అన్ని వస్తువులు ఇదంతా (బ్రహ్మ) మిగిలినది మిథ్య అనే జ్ఞానం కలుగగానే నశించి పోతాయి. అలా కుదరదు. నశించాలంటే ఏదైనా శక్తి ఉండాలి. Physical శక్తి, రసాయనశక్తి etc. అది కూడ పదార్థము, శక్తి రూపంగా మారుతాయి తప్ప నశించవు గదా!

9. Positive item జ్ఞానం చేత ఎలా నశిస్తుంది. తాడుని చూసి పాము అనుకున్నప్పుడు, అది తాడు అనే జ్ఞానం చేత పాము అనే భావన, భయం నశించేయి. అంటే, నిజానికి, పాము కాదని చెప్పిన తరువాత దానిని తాకి, తడిమి తెలిస్తేనే ఆ భయం పోతుంది. వట్టి జ్ఞానం వలన కాదు. అంతేకాక భయం తాత్కాలికం, మానసికం.